# ధవళేశ్వరం వద్ద పెరుగు తున్న వరద ఉధృతి..పల్లపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
ఎగువ రాష్ట్రల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదికి వరద ఉధృతంగా వచ్చి చేరుతుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.బుధవారం సాయంత్రం 8 గంటల నాటికి భద్రాచలం వద్ద నీటిమట్టం 47.4 అడుగులు ఉందని పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద రాత్రి 8 గంటలకు ఇన్, ఔట్ ఫ్లో 8.28 లక్షల క్యూసెక్కులు ఉందని, రేపటిలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు.ప్రభావితం చూపే తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మండల అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని పర్యవేక్షిస్తూ అధికారులకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇస్తున్నామన్నారు. గోదావరి,కృష్ణా నదుల వరద ప్రవాహం వివిధ ప్రాజెక్టులలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున ఆయా నదీపరీవాహక ప్రాంత, లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోట్లు, మోటర్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదని సూచించారు. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని చెప్పారు. తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి నీటి మట్టం గణాంకాలు మధ్యాహ్నం 12:00 గంటలకు 7,52,579 క్యూసెక్కులు,మధ్యాహ్నం 1:00 గంటలకు7,57,183 క్యూసెక్కులు,మధ్యాహ్నం 2:00 గంటలకు 7,64,640 క్యూసెక్కులు మధ్యాహ్నం 3:00 గంటలకు 7,76,760 క్యూసెక్కులు సాయంత్రం 4:00 గంటలకు 7,83,859 క్యూసెక్కులు, సాయంత్రం 5:00 గంటలకు7,96,075 క్యూసెక్కులు,సాయంత్రం 6:00 గంటలకు 8,08,346 క్యూసెక్కులు, సాయంత్రం 7:00 గంటలకు 8,20,677 క్యూసెక్కులు,రాత్రి 8:00 గంటలకు 8,28,331 క్యూసెక్కులు, రాత్రి 9:00 గంటలకు 8,40,754 క్యూసెక్కులు

# ప్రధాన పంట కాలువలో పైకి తేలిన చేపలు..పట్టుకునేందుకు ఎగబడ్డ స్థానికులు



**అంబాజీపేట , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
మండలముఖ ద్వారమైన ముక్కామల లాకుల సమీపంలో ప్రధాన పంటకాలువలో చనిపోయిన,బతికి ఉన్న చేపలు,రొయ్యలు నీటిపై తేలడంతో వాటిని పట్టుకునేందుకు స్థానికులు ఎగబడ్డారు. ముక్కామల పంట కాలువలో వాటర్ లెవిల్ను ఇరిగేషన్ అధికారులు తాత్కాలికంగా బుధవారం తగ్గించారు. అయితే ఈ ప్రధాన కాలువలో చేపలు చనిపోయి ఒకొకటి తేలడం ప్రారంభించడంతో అటుగా వెళ్లే వారు వాటిని చూసి చేపలను పట్టుకునే పనిలో నిమగ్నమైపోవడంతో ఆ కాలువకు ఇరువైపులా జనం గుమిగూడారు.కొందరైతే చేపలను పట్టుకుని బహిరంగా విక్రయించి సొమ్ములు చేసుకున్నారు.

ఇదిలా ఉండగా ముక్కామల,పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలువలో చేపలు ఎవరూ తినవద్దని, స్థానిక పంచాయతీ అధికారి మెసేజ్లు పెట్టారు. కాలువలో గుర్తు తెలియని వ్యక్తులు కెమికల్ ట్యాంక్ వదలడంతో కాలువలో ఉన్న చేపలకు ఆక్సిజన్ అందక చనిపోయి తేలిపోవడం జరిగిందని, ఆ చేపలను తినవద్దని పంచాయతీ అధికారులు ప్రజలకు సమాచారం ఇచ్చారు.అయినప్పటికీ కాలువలో ఊరికినే దొరుకుతున్న చేపలను వదిలేందుకు ఎవరూ ఇష్టపడలేదు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన విజయవంతం చేయండి

**అయినవిల్లి , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
అయినవిల్లి మండలం బీజేపీ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లోసారధ్యం యాత్ర కార్యక్రమం మండల ఇంచార్జి మోకా ఆదిలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25 న రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సారథ్యం యాత్ర ద్వారా జిల్లా లో శోభాయాత్ర అమలాపురం లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుపూడి చంద్రశేఖర్, ఓబీసీ రాష్ట్ర నాయకులు కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె నూతన రవిరాజ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వేటుకూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# వాడపల్లి 'వెంకన్న'హుండీ 28 రోజులకు రూ.1.42 కోట్లు

**- డిప్యూటీ కమిషనర్, ఈఓ నల్లం సూర్య చక్రధరరావు**




**ఆత్రేయపురం , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త )**
ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.1,42,16,807 లు సమకూరినట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. స్వామివారి ఆలయంలో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టగా. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి మొత్తం రూ.1,19,58,204లు, అన్న ప్రసాదం హుండీల నుంచి రూ.22,58,603లు వెరసి మొత్తం 28 రోజులకు గాను రూ.1,42,16,807లు ఆదాయంగా లభించినట్లు తెలిపారు. నగదు తో పాటు 23 గ్రాముల బంగారం, 670 గ్రాముల వెండి, పది దేశాలకు చెందిన 46 విదేశీ కరెన్సీ నోట్లు సైతం లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపుకు పర్యవేక్షణాధికారులుగా అమలాపురం దేవాదాయ శాఖ అధికారి,అసిస్టెంట్ కమిషనర్ వి సత్య నారాయణ, తనిఖీదారుగా టీవీఎస్ ఆర్ ప్రసాద్, డి సతీష్ కుమార్, గోపాలపురం తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో సూపెరడెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ వై. శ్రీనివాస్,నారాయణ, నందిశ్వరుడు,అర్చక స్వాములు, గ్రామస్తులు, శ్రీవారి సేవకులు, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అధిక వర్షాలు, గోదావరి వరదపై సమన్వయంతో పనిచేయాలి

**- ప్రత్యేక రివ్యూ సమావేశంలో ఎంపీడీవో, తాసిల్దార్**



**అయినవిల్లి , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
అయినవిల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జీ.సరోవర్, మండల తాసిల్దార్ విద్యాపతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం మండల స్థాయి అధికారులతో అధిక వర్షాలు, తుఫాను ,గోదావరి వరదలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. తాసిల్దార్ విద్యాపతి మాట్లాడుతూ అధిక వర్షములు మరియు అల్పపీడనం, తుఫాను, గోదావరి వరదల వలన పల్లపు ప్రాంతములలో నివసించు నివాస ప్రాంత ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని వారికి సూచనలు ఇచ్చి, గోదావరి వరద ఎక్కువైనచో అధికారుల యొక్క ఆదేశం ప్రకారం వారికి కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత అందరిపై ఉన్నదని, ముఖ్యంగా గోదావరి వరద ముంపుకు గురి అయ్యే వీరవల్లి పాలెం, అయినవిల్లి లంక, చింతన లంక, మడిపల్లి లంక, తొత్రరముడి, కొండకుదురు లంక ,పొట్టిలంక గ్రామాలలో గోదావరి వరద ముంపుకు గురయ్యే అవకాశం ఎక్కువ ఉన్నందున గ్రామస్థాయి అధికారులు దగ్గరుండి గ్రామాల ప్రజలతో మరియు నాయకులతో సమన్వయం ఏర్పాటు చేసుకుని సేవా దృక్పథంతో పనిచేసి మండలంనకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ఆయా గ్రామాలలో విధులు నిర్వహించే రెవెన్యూ, పంచాయతీ ఉద్యోగస్తులు, మండల స్థాయి అధికారులకు అందుబాటులో ఉండి వారికి కావలసిన అవసరాలను తెలిపినచో పై అధికారుల దృష్టిలో పెట్టి, ఆయా ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేయాలన్నారు. ముఖ్యంగా ప్రాణనష్టం పశువులు నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు ఆయా ప్రాంత ప్రజలకు మరియు రైతులకు తెలపాలన్నారు. ఎంపీడీవో జి. సరోవర్ మాట్లాడుతూ గ్రామాలలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు అందరూ పారిశుధ్య సామాగ్రిని ముందుగానే నిల్వ చేసుకొని ఉంచుకోవాలని, ప్రభుత్వ వైద్యాధికారులతో సమన్వయం చేసుకొని అంటూ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ మరియు దోమల నివారణకు స్ప్రేయింగ్ తదితర నివారణ చర్యలు గోదావరి వరద తగ్గిన వెంటనే తీసుకోవాలని,ఎవ్వరు కూడా నిర్లక్ష్యం వహించకుండా సేవాభావంతో పనిచేయాలని, గోదావరి వరద ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా వారికి తగిన సూచనలు ఇచ్చి, ఆయా గ్రామాల్లో అన్ని సమయంలోనూ అందుబాటులో ఉండాలని, వ్యవసాయ పంటలు దెబ్బ తినకుండా మరియు రైతుల యొక్క మోటర్లు తదితర వ్యవసాయ పనిముట్లు గోదావరి వరద ముంపుకు గురికాకుండా ముందుగానే రైతులు జాగ్రత్తగా ఉండేటట్లుగా దండోరా మరియు మైకు ద్వారా ప్రచారం చేసి, గోదావరి వరదలు వలన ఎటువంటి నష్టము జరక్కుండా సూచనలు తీసుకుని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరినారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీవాణి బెహరా, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి కళ్యాణ్ బాబు, మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ, ప్రభుత్వ వైద్యశాఖ మంగాదేవి, పశువైద్యాధికారి ,ఇంజనీరింగ్ మండల స్థాయి అధికారులు అందరూ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ నూతన భవనం నిర్మించేందుకు కృషి

**- రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్**

**అంబాజీపేట , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
అంబాజీపేటలో శిథిలావస్థకు చేరుకున్న ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని తొలగించి దాని స్థానంలో నూతన భవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్ తెలిపారు.అంబాజీపేట పశువుల మార్కెట్ ఆవరణలో దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు.భవన నిర్మాణంలో లోపాలు కారణంగా తక్కువ కాలంలోనే భవనం శిథిలమయింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా అమలాపురం విచ్చేసిన చైర్మన్ విజయ్ కుమార్ ను అంబాజీపేట మాల మహానాడు అధ్యక్షుడు నాగవరపు నాగరాజు, సభ్యులు కలిసి అంబాజీపేట రావాలని ఆహ్వానించారు. దీంతో శిథిలమైన షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని పరిశీలించేందుకు ఆయన బుధవారం వచ్చారు.ఈ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ శిథిలమైన భవనం స్థానంలో నూతన భవనం నిర్మించేందుకు రూ.79 లక్షలతో ప్రతిపాదనలు పంపామని,అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులు మొదలు పెడతామని తెలిపారు.మండల మాల మహానాడు అధ్యక్షుడు నాగవరపు నాగరాజు మాట్లాడుతూ శిథిలమైన ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మూడు నెలల క్రితం పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లామని, పాడుబడిన భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నూతన భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తామని హామీ ఇచ్చారన్నారు.శిథిలమైన భవనం విషయాన్ని చైర్మన్ విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అంబాజీపేటకు వచ్చి పరిశీలించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



కోనసీమ జిల్లాలో ఎస్సీ నిరుద్యోగ యువత చాలామంది ఉన్నారని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్లో పెట్టిన 32 సబ్సిడీ యూనిట్లు సరిపోవని, చేతివృత్తులు, స్వయం ఉపాధి ప్రోత్సాహంలో భాగంగా టెంట్ హౌస్, కొబ్బరి వ్యాపారం, భవనాల సెంట్రింగ్ లాంటి యూనిట్లను ఆన్లైన్లో పెట్టాలని చైర్మన్ విజయ్ కుమార్ ను కోరారు. అనంతరం మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా అంబాజీపేట విచ్చేసిన విజయ్ కుమార్ మండల జనసైనికులు, మండల మాల మహానాడు సభ్యులు వేరువేరుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, రాష్ట్ర డైరెక్టర్లు చిల్లి అశోక్, మద్దా మణి, కొల్లాబత్తుల అప్పారావు, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, కల్వకొలను తాతాజీ, మైపాల తాతాజీ, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, ముత్తాబత్తుల ప్రశాంత్, గోసంగి సత్యనారాయణ, చింతపల్లి వెంకటేశ్వరరావు, నెల్లి బాలచంద్రుడు,గోసంగి వెంకటేశ్వరరావు,కోట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న 7 గురు వ్యక్తులు అరెస్టుచేసిన పోలీసులు



**ఆత్రేయపురం,ఆగష్టు 20 , ( ప్రభాతవార్త )**
ఆత్రేయపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న ముందస్తు సమాచారంతో ఆత్రేయ పురం పోలీసులు వెళ్లగా పేకాట శిబిరంపై దాడి నిర్వహించి 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసు కున్నారు వారివద్ద నుండి రూ, 6200/-లు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు.

## దోమ పుట్టరాదు..దోమ కుట్టరాదు

**ప్రపంచ దోమల నివారణ దినోత్సవం**



**అంబాజీపేట,ఆగష్టు 20 , ( ప్రభాతవార్త )**
ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భం గా అంబాజీపేట, ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమ పుట్టరాదు.. దోమ కుట్టరాదు.. పొడి శుక్రవారం (ఫ్రైడే-డ్రైడే) పాటిస్తూ నివాస గృహాల పరిసరాల్లో నీటి నిల్వ గుంటలు లేకుండా చూసుకోవడం, దోమ లార్వా (డింభకాలు) వృద్ధి చెందకుండా చూసుకోవాలని బుధవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భ ంగా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్.వి.రామా రావు మాట్లాడుతూ ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకు మలేరియా వ్యాధి సంక్రమిస్తుందని 1897 ఆగస్టు 20న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ కనుగొన్నా రని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఆగస్టు 20న ప్రపంచ దోమల నివారణ దినోత్సవంగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి కమిటీ చైర్మన్,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, వైద్యులు కె.ఎన్ శ్రీనివాస్, కె.సుమప్రియ, టి. దివ్యశ్రీ, సిహెచ్వోలు బి. అప్పారావు, ఎం.రవి కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ గోడ పత్రికలు విడుదల

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త )**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, ఆగస్టు 12వ తేదీన రాష్ట్రమంతటా ప్రారంబించిన విస్తృత హెచ్.ఐ.వి./ఎయిడ్స్ సమాచార కార్యక్రమము (ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి కాంపెయిన్), లో బాగముగా ప్రజలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు కాకినాడ జిల్లాకు గోడ పత్రికలు మరియు కరపత్రికలను పంపించిన సందర్భములో జిల్లాలో నిర్వహిస్తున్న వైద్యాధికారుల సమీక్ష సమావేశములో డా. ఐ. ప్రభాకర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టి.బి. అధికారి, వైద్యులకు హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించవలసిన హెచ్ఐవి పరీక్షల లక్ష్యాలను తెలియజేశారు. అనంతరము రాష్ట్రం నుండి వచ్చిన గోడ పత్రికలను మరియు కర పత్రికలను డా. ఐ. ప్రభాకర్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టి.బి. అధికారి చేతుల మీదుగా విడుదల చేయడము జరిగినది.

# నేడు భీమవరంలో వాడపల్లి దేవస్థానం ఆధ్వర్యంలో వాడవాడలా వెంకన్న కళ్యాణం

**ఆత్రేయపురం , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాడవాడలా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవాల్లో భాగంగా ఈనెల 21న గురువారం సాయంత్రం 6 గంటలకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఏఎస్ ఆర్ నగర్ లోని శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. వేలాదిగా భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



# ఈ నెల 23న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల ను వేగవంతం చేయాలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23న పెద్దాపురం పర్యటనకు అవసరమైన ఏర్పాటులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవిన్యూ పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పోలీస్ తదితర శాఖల అధికారులతో హెలిప్యాడ్, ప్రజా వేదిక, పీ4 ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత పెద్దాపురం -





జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, పీ4కు పెద్దాపురం కొండయ్య పేటలోని గృహాలను, సమలకోట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న పూర్ణ కళ్యాణమండపం ఇతర ప్రదేశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 23న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యటించనున్నారన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఆర్డీవో కె.శ్రీరమణి, ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు

**కాకినాడ , ఆగష్టు 20 , ( ప్రభాతవార్త ) :**
కాకినాడ అసిస్టెంట్ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వి. రేణుక ఆధ్వర్యంలో బుధవారం ప్రత్తిపాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శంఖవరం మండలం, రాజవరం గ్రామంలో విస్తృత దాడులు నిర్వహించి, మూడు వేల లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 50 లీటర్ల నాటు సారా నీ స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అరెస్టు చేసి పారిపోయిన ఇంకొక వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేయడమైనది. ఎవరైనా నాటసార కలిగి ఉన్న, త్రాగిన, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు



తీసుకోబడతాయని అసిస్టెంట్ కమిషనర్ వీ రేణుక తెలియజేశారు. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ వి. రేణుక , ఏ ఈ ఎస్ వి రామకృష్ణ, సిఐ స్వామి, ఎస్సై కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.

